అభయహస్తం @1,95,235

నాగర్‌కర్నూల్, జనవరి 6: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. గతనెల డిసెంబర్ 28న ప్రారంభించిన అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 20మండలాల్లోని 461 గ్రామ పంచాయతీలు, 86 మున్సిపాలిటీ వార్డుల్లో ప్రజల నుంచి లక్షా 95వేల 235 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను అధికారుల పర్యవేక్షణలో పరిశీలిస్తామన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, జనవరి 6 : ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులను శనివారం నుంచి వార్డుల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయా వార్డుల్లో దరఖాస్తు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజుతో కలిసి పరిశీలించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 6 : మండలంలోని వెంకటాపూర్ తండా, జీడిపల్లి తండాలలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. రెండు గ్రామాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల నుంచి హాజరై దరఖాస్తులను 341 స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీవో దేవేందర్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 6 : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని తాసీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని చెదురుపల్లి, చెర్కూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు జక్కులశ్రీను తదితరులు ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజినపల్లి, జనవరి 6: అర్హులైన ప్రతిఒక్కరూ అభయహస్తం దరఖాస్తులు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీరాములు అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్, గౌరారం తండా గ్రామాల్లో ప్రజాపాలన సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో కృష్ణయ్య పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో.

ఉప్పునుంతల, జనవరి 6 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి నారాయణ అన్నారు. శనివారం మండలంలోని పూరియా నాయక్‌తండా, రాయిచేడ్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ముత్యాలి పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 6 : ప్రజాపాలనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాలచంద్రసుజన్ అన్నారు. బాడుగదిన్నె, ఎర్రన్నబావితండా, తుర్కదిన్నెలో శనివారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీవో శ్రావణ్‌కుమార్, ఏవో శ్రీరామ్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 6: ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, ప్రజలు వాటి కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ అన్నారు. చంద్రబండతండా, తీర్నాంపల్లి, పెరుమాళ్ల పల్లి తాసీల్దార్ ఇబ్రహీంఅలీ ఉన్నారు.

తాడూరులో 14,267..

తాడూరు, జనవరి 6 : వారం రోజులుగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి శనివారం వరకు మొత్తం 14,267 దరఖాస్తులు అందాయని జెడ్పీ సీఈవో ఉషారాణి తెలిపారు. శనివారం ఎంగంపల్లి, ఎట్టిధర్‌పల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగమోహన్, వైస్ ఎంపీపీ శివలీల పాల్గొన్నారు.

అచ్చంపేటలో 9వ వార్డులోద రఖాస్తులుస్వీ కరిస్తున్నము న్సిపల్‌చైర్మ న్,కమి షనర్

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

వినతులుస్వీకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జనవరి 6 : నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శనివారం అచ్చంపేటలోని డాక్టర్ బీఆర్ ప్రజాభవన్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. శనివారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయా మండలాల నుంచి ప్రజలు వచ్చి వివిధ సమస్యలపై వినతులు అందజేశారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే వంశీకృష్ణ వినతులు స్వీకరించి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రతి శనివారం నేరుగా వచ్చి సమస్యలు చెప్పి పరిష్కారం చేయించుకునేలా ప్రజావాణి ఉంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కావాల్సినచ ర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శనైశ్చరునికి ప్రత్యేక పూజలు

శనైశ్చరునికిపూ జలుచేస్తు న్న భక్తులు

బిజినపల్లి, జనవరి 6: మండలంలోని వడ్డేమాన్ శివారులో గల శనైశ్చర స్వామి ఆలయంలో స్వామివారికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఇక్కడికి వందలాదిగా తెల్లవారుజామున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. నల్లటి వస్త్రాలు, నువ్వుల నూనె, నువ్వులు, జిల్లేడు పూలు సమర్పించి పూజించారు. తైలాభిషేకాలను నిర్వహించారు. అనంతరం సమీపంలోని నందీశ్వరాలయంలో పంచామృత అభిషేకాలు,అ ర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యలపై వినతి

నాగర్‌కర్నూల్, జనవరి 6: స్త్రీ నిధి సంస్థలో బీసీ, ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ స్త్రీనిధి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. సంస్థలో కెరీర్ అడ్వాన్స్మెంట్ విషయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, సిబ్బంది వివక్షను ఎదుర్కొంటున్నారని, నిర్ణయాత్మక స్థానాలలో అర్హత ఉన్నప్పటికీ కొన్ని వర్గాల వారికి ప్రాధాన్యత దక్కుతుందని, అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిబ్బందికి న్యాయం జరిగేలా చూసేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభుత్వం దృష్టికి బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని తె లిపినట్లుఅ సోసియేషన్‌నా యకులు తెలిపారు.

మూడురోజులుగా మధ్యాహ్న భోజనం బంద్

నాగర్‌కర్నూల్, జనవరి 6: మండల పరిధిలోని శ్రీపురం జెడ్పీ హెచ్‌ఎస్‌లో మూడు రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టడంలేదు. దీంతో విద్యార్థులు మధాహ్నం ఖాళీ కడుపుతోనే విద్యనభ్యసించారు. ఈ విషయం వాట్సప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ స్పందించాడు. వంట ఏజెన్సీలకు ఇస్తున్న భోజనం ధరలు గిట్టుబాటు కాకపోవడంతో మూడు రోజులుగా వంట చేసేందుకు రావడంలేదని, దీంతో కొత్తవారిని నియమించామని, సోమవారం నుంచి యథావిధిగా మధ్యాహ్నం భోజనంపె డతామన్నారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల తనిఖీ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను శనివారం ఉదయం ఇంటర్ విద్యాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకులతో సమావేశం నిర్వహించి అకాడమిక్ విషయాల గురించి చర్చించారు. లెక్చరర్లు సిలబస్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ముఖ్యమైన ప్రశ్నలు ఇచ్చి, సమాధానాలు నేర్చుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలోప్రిన్సి పాల్ అనసూయ, అధ్యాపకులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

తెలకపల్లి, జనవరి 6: ప్రమాదవశాత్తున గుడిసె దగ్ధమైన సంఘటన శనివారం మండలంలోని కార్వంగలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్ననిరంజన్‌కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. గుడిసెలో ఉన్న రూ.3లక్షల నగదు, వంట సామగ్రి, తిండి గింజలు, దుస్తులు, ఫ్రిడ్జ్ కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొంటున్నారు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చినా వారు వచ్చేలోపు పూర్తిగా నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును

★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131

NT-MBNR

WANTED

★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108

NT-MBNR

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095

NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319407-All

OWN BUSINESS OFFER

★18-28 సం||ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం||ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'దేశీ' కోర్సుల సర్టిఫికెట్ల ప్రదానం

సూచనలుచేస్తున్నప శువైద్యాధికారి డాక్టర్ రమేశ్

నాగర్‌కర్నూల్, జనవరి 6: జిల్లాలో 2021-22 సంవత్సరానికి గానూ దేశీ కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన 39 ఎరువులు, పురుగుల మందుల డీలర్లకు మేనేజ్ సంస్థ జారీ చేసిన సర్టిఫికెట్లను శనివారం అందజేశారు. ఈమేరకు కోర్సు చేసిన వారికి జిల్లా పశువైద్యాధికారి రమేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్టిఫికెట్లను ఏటీఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రశేఖర్ అందజేశారు. ఎరువులు, పురుగు మందు దుకాణదారులకు కెమెస్ట్రీ డిగ్రీ ఉన్న కోర్స్ లేదా వ్యవసాయ డిప్లమా లేదా వ్యవసాయ డిగ్రీ ఉండాలని కేంద్రం 2018 అక్టోబర్‌లో ఆదేశాలు జారీ చేసిందని, అలా లేని డీలర్లు మేనేజ్ సంస్థ నిర్వహించే దేశీ కోర్సు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ దేశీ కోర్సులో డీలర్లకు వారానికి ఒక రోజు చొప్పున సంవత్సరానికి 48 క్లాసులు నిర్వహిస్తుందని, చివరగా పరీక్ష పెట్టి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను అందజేస్తుందన్నారు. 2021-22లో 40 మంది డీలర్లకుగానూ 39మంది డీలర్లు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రమేశ్, పాలెం అగ్రికల్చర్ కాలేజ్ డీన్ పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి

బిజినేపల్లి, జనవరి 6: అంధుల లిపి పితామహుడు లూయిస్ బ్రెయిలీ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని గం గారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ మాట్లాడు తూ చూపులేని వారికి విద్యఅభ్యసించడం కో సం బ్రెయిలీ లిపిని కనిపెట్టిన విద్యాప్రదాత విద్యావేత్త ప్రపంచ ఉపాధ్యాయుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. 1809, జనవరి 4న, ఫ్రాన్స్‌లోని ప్యారిస్ నగరం దగ్గర, క్రువే గ్రామంలో జన్మించారని, బాల్యంలో ప్రమాదవశాత్తు తన రెండు కళ్లను పోగొట్టుకున్నాడని తెలిపారు. అంధుల పాఠశాలలో బ్రెయిలీ చదువులో అసాధారణ ప్రతిభ గల విద్యార్థిగా రాణించి లైన్ టైప్ పద్ధతిలో చదువును పూర్తి చేశాడని, 17 ఏండ్లకే తాను పాఠశాలలోనే బోధకుడిగా నియమించబడ్డాడని తెలిపారు. కార్యక్రమంలో రాజారాం ప్రకాశ్, సురేశ్, రత్న పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు

అచ్చంపేట, జనవరి 6 : ఆయోధ్య నుంచి వచ్చిన శ్రీరామచంద్రుడి అక్షింతలు ప్రతి ఇంటికీ అందిస్తున్నట్లు కాలనీవాసులు వేణుగోపాల్, వినోద్‌కుమార్, జైపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆదర్శనగర్, మధురానగర్ కాలనీల్లో ఇంటింటికీ ఆయోధ్య రామయ్య పూజిత అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు రేణయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, జనవరి 6 : మండలంలోని పలు గ్రామాలకు అయోధ్య శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. జకినాలపల్లి, ముచ్చర్లపల్లి గ్రామాల్లో విశ్వహిందూ ఆధ్వర్యంలో శనివారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను ప్రతిగ్రామాన ఊరేగింపుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి వచ్చే ముందు సమాచారం అందజేస్తున్నామన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 6 : శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యనగరం నుంచి వచ్చినట్లు పవిత్రమైన అక్షింతలను శనివారం పట్టణంలోని ఇందిరాగర్‌లో, మార్చాల గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. హిందూ సంఘం ఆధ్వర్యంలో భజనలు చేసుకుంటూ సంకీర్తనలు పాడకుంటూ కాలనీలో అక్షింతలు పంపిణీ చేశారు. జనవరి 22న అయోధ్యలో రామాలయం ప్రతిష్ఠించనున్న సందర్భంగా గృహాలను శుద్ధిచేసుకుని అలంకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాబిదేవ్, వెంకటేశ్, శేఖర్, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, జనవరి 6 : ఈ నెల 22న అయోధ్యలో వచ్చిన అక్షింతలను మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని రంగాపూర్‌లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భజనలు చేసుకుంటూ ఇంటింటికీ రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు భీమయ్య, చంద్రమౌళి, యాదయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

అచ్చంపేట:అక్షి ంతలుప ంపిణీచేస్తు న్న కాలనీవాసులు

అచ్చంపేటలో

అచ్చంపేట రూరల్, జనవరి 6 : శ్రీరామ జన్మస్థలం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని చేదురుబావి తండా, బ్రాహ్మణపల్లిలో శనివారం అర్చకుడు విజయకుమార్ గ్రామస్తులకు పంపిణీ చేశారు. గ్రామంలో భజన కీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

సోమశిలలో బీఆర్‌ఎస్ నాయకుడు అంజనేయులుకు చెందిన రిసార్ట్

- సోమశిలలో రిసార్ట్ భవనం రెండో అంతస్తుకు కన్నం పెట్టిన అధికారులు
- రాజకీయ కక్షలతోనే ..

కొల్లాపూర్, జనవరి 6 : మండలంలోని సోమశిల కృష్ణానది తీరంలో సర్వే నెంబర్ 54 ప్రభుత్వ భూమిలో అక్రమంగా హైల్యాండ్ రిసార్ట్ భవన సముదాయ నిర్మాణంపై జిల్లా అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ సమక్షంలో కొల్లాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యాలాద్రి పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మధ్య భవనం రెండో అంతస్తుపై పలు చోట్ల డ్రిల్లింగ్ మిషన్‌తో కన్నం పెట్టారు. రిసార్స్‌లో వంట గది పక్కన నేలను, తూర్పు వైపు ప్రహరీని కొంత భాగాన్ని జేసీబీతో కూల్చేశారు. నిర్మించిన రెండో అంతస్తుకు అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. కానీ ఈ రిసార్స్ నిర్మాణానికి పంచాయతీ నుంచి కూడా అనుమతు లు లేకున్నా నిర్మాణం జరిగిందంటున్నారు. రెండో అంతస్తును పూర్తిగా తొలగించుకోవడానికి భవన యజమానులకు అదనపు కలెక్టర్ కొంత గడువు ఇచ్చారు. వాస్తవంగా పలు చోట్ల బహుళ అంతస్తులతోపాటు సోమశిల గ్రామం మొత్తం ప్రభుత్వ భూమిలోనే నాలుగు దశాబ్దాల కిందట నిర్మించినప్పుడూ.. వాటికి లే ని అనుమతులు ఈ హైల్యాండ్ రిసార్స్ భవనానికి ఎందుకు వచ్చాయని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడిపై కక్షసాధింపు

రిసార్స్ భవన యజమానుల్లో ఒకరైన బీఆర్‌ఎస్ నాయకుడు సందు ఆంజనేయులు గత ఏడాదిన్నర కిందట సోమశిల గ్రామంలో ఇతర పార్టీలనుంచి సుమారు 200 మంది కార్యకర్తలను అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన విషయం విధితమే. అయితే బీఆర్‌ఎస్ అభ్యర్థి బీరం ఎన్నికల్లో ఓటమి చెందడం, పైగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పలు కారణాలు చూపుతూ బీఆర్‌ఎస్ నాయకుడు సందు ఆంజనేయులుపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారు. ఆంజనేయులును ఆర్థికంగా నష్టం చేకూర్చడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలి తప్పా వ్యాపారాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడకూడదని అంటున్నారు. అధికారం ఏ నాయకుడికి శాశ్వతంకాదని, ఉన్న పదికాలాలు ప్రజలకు మేలు చేసి మన్ననలను చూరగొనాలి తప్పా ఇలాంటి కక్షసాధింపు చర్యలు సరికాదని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

జన్‌మన్ పథకానికి ఆధార్ అనుసంధానం

లింగాల, జనవరి 6 : స్థానిక రైతువేదికలో శనివారం పీటీజీ మన్ననూర్ ఆధ్వర్యంలో జన్‌మన్ పథకం ద్వారా చెంచులకు ఉచితంగా ఆధార్ అనుసంధానం చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు, పెంటలకు చెందిన చెంచులు ఆధార్‌కార్డు ఆన్‌లైన్ చేయించుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజు కాలనీ బోర్డు ఆవిష్కరణ

చారకొండ, జనవరి 6: మండల కేంద్రంలో మహారాజు కాలనీ బోర్డును మాదిగ జాగృతి సంఘం(ఎంజేఎస్) నేత భీంరావు శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలను మహారాజులుగా గుర్తు చేయడా నికి 2400 మహా కాలినడక యాత్ర చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాలినడక యాత్రకు మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం

అచ్చంపేట రూరల్, జనవరి 6 : హమాలీ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి మల్లేశ్ తెలిపారు. శనివారం సివిల్ సప్లయ్ హమాలీలతో సమావేశం నిర్వహించారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఆరోగ్య భద్రత కార్డులను అందించాలన్నారు.

ప్రభుత్వ దవాఖానలో పీజీ విద్యార్థులకు అవగాహన

కొల్లాపూర్, జనవరి 6 : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి పీజీ(ఎంఎస్‌డబ్ల్యూ) కోర్సు చదువుతున్న విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు.అడ్మినిస్ట్రేటివ్స్, ఎయిడ్స్, టీబీ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ సురేందర్‌గౌడ్, ఫార్మసిస్ట్ జీకే వెంకటేశ్, పీజీ కళాశాల లెక్చరర్ వెంకటేశ్‌తోపాటు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

5వతరగతి ప్రవేశాలకు గడువుపెంపు

కల్వకుర్తి, జనవరి 6 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు గడువు పొడిగించినట్లు జయప్రకాశ్‌నగర్ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ దానం చెప్పారు. ఈ నెల 6 వరకు ఉన్న గడువును ఈనెల 20 వరకు పొడిగించనట్లు ఆయన చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుకున్న విద్యార్థులు జనవరి 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి నిర్ధేశిత వెబ్‌సైట్ www.tswreis.ac.in లేదా tgcet.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారని తెలిపారు.

నేడు కరెంట్ నిలిపివేత

కల్వకుర్తి, జనవరి 6 : మండలంలోని గుండూర్ గ్రామంలోని 33/11 కేవీఏ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సీపీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులతో గుండూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మూడు ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, దీంతో గుండూర్, లింగపానిపల్లి, రఘుపతిపేట, ముకురాల, పంజుగుల గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం తతెత్తుతున్నట్లు ఆయన చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ధరణిలో పెండింగ్ ఫైల్స్ లేకుండా చూడాలి

నాగర్‌కర్నూల్, జనవరి 6: భూములకు సంబంధించిన ధరణి పెండింగ్ ఫైల్స్ లేకుండా చూడాలని కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఎన్‌ఐసీ వీసీ సమావేశం హాల్‌లో ఆయన మాట్లాడారు. ఆయా శాఖల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, ఆయా శాఖలో రిజిస్టర్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు సమయపాలన పాటించి, జాప్యం లేకుండా రోజువారి రిపోర్ట్స్ తయారు చేయాలని చెప్పారు. అనంతరం ఎన్‌ఐసీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కార్తీక్, సూపరింటెండెంట్ జాకీర్‌ఆలీ ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

చారకొండ, జనవరి 6 : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నేత చిన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో శంకర్‌నాయక్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్, పీఈటీ పోస్టులకు అప్‌గ్రేడ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని, పదోన్నతుల కోసం టెట్‌ను మినహాయింపు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి మధ్యలోనే ఆగిన బదిలీలు, ప్రమోషన్స్ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్‌నాయక్, హెచ్‌ఎం యాదగిరి పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ చోరీ

పెద్దకొత్తపల్లి, జనవరి 6: మండలంలోని సంజాపూర్ స్టేజీ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్‌ను గుర్తుతెలియని దొంగలు చోరీ చేసినట్లు రైతులు ఉమాపతి శ్రీపతిరావు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ పొలం దగ్గర బోరు బావులకు కరెంటు కోసం విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసుకోగా గుర్తుతెలియని వ్యక్తులు దాని నుంచి ఆయిల్‌ను చోరీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు చెప్పారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

అచ్చంపేట రూరల్, జనవరి 6 : మిర్చి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. శనివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి పంటకు నల్లి తెగులు, బొబ్బతెగులు సోకి రైతులకు నష్టం జరిగిందన్నారు. ఎకరాకు రూ.50వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాగర్‌కర్నూల్, జనవరి 6: తొమ్మిది నెలలుగా తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ధరణి ఆపరేటర్లు శనివారం కలెక్టర్ ఉదయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఒక్క నెల కూడా సక్రమంగా అందించకపోవడంతో ఇబ్బందిపడుతున్నామని, రవాణా, కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. వెంటనే వేతనాలు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉత్సవాల పత్రికలు విడుదల

తిమ్మాజిపేట, జనవరి 6: మండలం అప్పాజిపల్లిలోని నర్సన్నగుట్టపై లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల పత్రికను శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. 13న పల్లకీసేవ, 14న స్వామి కల్యాణం, 15న బండ్లు, ఉద్దాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.